THE ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY DEBATES

[*Part II.—Proceedings other than Questions & Answers*]

OFFICIAL REPORT

First Day of the Sixth Session of the Andhra Pradesh Legislative Assembly.

ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

Saturday, the 26th October, 1957

The House met at Four of the Clock

[*Mr. Speaker in the Chair*]

Questions and Answers

(SEE PART I)

Nomination to House Committee

మిస్టర్ స్పీకర్ :—House Committee లోని తమ సభ్యత్వానికి శ్రీ యం. యన్. రాజలింగం రాజీనామా ఇచ్చారు. దానిని నేను అంగీకరించాను. వారి స్థానములో శ్రీ. పి హయగ్రీవాచారిని నామినేట్ చేసినాను.

శ్రీ జి. ఎల్లమందారెడ్డి (కనిగిరి) :—మంత్రిగారి దృష్టికి తీసుకు రావటానికి రెండు విషయాలను తమకు రెండు రోజుల క్రితము పంపాను. వాటి విషయం ఏమి చేశారో తెలియు చేస్తారా ?

మిస్టర్ స్పీకర్ :—అవి అన్నీ మంత్రిగారికి పంపించాము. వారి దగ్గర నుండి సమాధానం వచ్చిన తరువాత, ఎప్పుడు చర్చకు తీసుకునేది తెలియచేస్తాను.

Papers laid on the Table of the House

The Andhra Pradesh Agricultural Holdings (*Census*) *Ordinance,* 1957 (*Ordinance No. III of* 1957).

The Minister for Revenue (*Sri K. Venkata Rao*) : Sir, I beg to lay on the Table of the House under the provisions of

Article 213 (2) (*a*) of the Constitution of India, a copy of the Andhra Pradesh Agricultural Holdings (Census) Ordinance, 1957 (Ordinance No. III of 1957) promulgated by the Governor after the termination of the Fifth Session of the Assembly and before the commencement of the Sixth Session.

Mr. Speaker: Paper laid on the Table of the House.

The Madras Tenants and Ryots Protection (Andhra Pradesh Amendment) Ordinance, 1957 (*Ordinance, No. IV of* 1957).

Sri K. Venkata Rao: Sir, I beg to lay on the Table of the House under the provisions of Article 213 (2) (*a*) of the Constitution of India, a copy of the Madras Tenants and Ryots Protection (Andhra Pradesh Amendment) Ordinance, 1957 (Ordinance No. IV of 1957) promulgated by the Governor after the termination of the Fifth Session of the Assembly and before the commencement of the Sixth Session.

Mr. Speaker: Paper laid on the Table of the House.

Presentation of Supplementary Estimates for the year 1957-58.

The Minister for Finance (Dr. B. Gopala Reddi): Sir, I rise to present the first budget of supplementary estimates for the year 1957-58. These supplementary estimates relate to new schemes sanctioned during the course of the current financial year and also a few new service schemes sanctioned during 1956-57 for which advances were made from the Contingency Fund, but such advances could not be recouped by presentation of supplementary estimates before the State Legislature during 1956-57. In respect of these latter cases and in respect of cases sanctioned during the course of the current year for which advances have been sanctioned from the Contingency Fund pending regularisation by the Legislature, amounts equivalent to the advances sanctioned from the Contingency Fund have been included in the Supplementary Estimates for repayments to be made to that fund. Details of the supplementary estimates are given in the Explanatory Notes, copies of which have been placed on the Table of the House. These supplementary estimates fall under 15 different demands, 8 relating to revenue account, and the remaining 7 relating to capital and debt heads. The total of the items pertaining to the revenue account comes to Rs. 13,44,300 inclusive of a charged item for Rs. 12,000, while that relating to capital and

debt heads comes to Rs. 12,02,100. As explained in the introductory memorandum to the supplementary estimates, only token sums of Rs. 100 each have been included in the supplementary estimates in respect of the 'New Service Schemes' as it is now too early to foresee as to what extent savings would be available within the grant covered to meet the additional expenditure involved. Hon'ble Members will see from the Explanatory Notes that all the new service schemes for which the supplementary grants are now proposed, are urgent and had to be sanctioned in the course of the year; for instance with a view to give a fillip to the Small Savings drive, the Government have sanctioned a sum of Rs. 1 lakh for meeting the expenditure on the salaries of the staff employed for the office of the Director of Small Savings and in the muffassal and Publicity etc., purposes. The expenditure is on the New Services and on the advance, one lakh has been sanctioned from the Contingency Fund. This expenditure will be reimbursed by the Centre to the extent of 50 per cent of the actual expenditure or one half per cent of the actual increase over the net collections for the year 1956-57 whichever is less. Similarly for the Mining Institutes at Gudur and Kothagudem, the Government of India have agreed to share the expenditure on the establishments of these two institutions in the proportion mentioned in the Explanatory Notes and the State Government have accepted to implement the schemes with effect from the current financial year and have sanctioned the necessary staff and expenditure. This expenditure is also under 'New Services.' As it is too early to envisage the extent of savings that would be available within the grant to meet the additional expenditure involved, token sums of Rs. 100 for each included in the supplementary estimates have been included in the supplementary estimates. For the Nagarjunasagar Project, though a lumpsum exists in the budget for 1957-58 as sanctioned by the Legislatures in July last, token provisions of Rs. 100 each have been included in the Statements of Supplementary Estimates for each item of work, such as the Nagarjunasagar Right Bank Canal, Special Tools and Plant, Heavy Machinery for Tunnel works etc., as these items have been classified as 'New Service.' I may assure the hon. Members that the supplementary grants proposed are for expenditures which are unavoidable. Steps have been taken to curtail the expenditure to the minimum extent possible on non-planned schemes and expenditure even on Planned Schemes is being regulated keeping in view the present financial and ways and means position of the state.

మిస్టర్ స్పీకర్ :—దీనిపై కొత్త తీర్మానములు రేపు సాయంత్రం 3 గంటల వరకు తీసుకో బడును. ఆ తరువాత ఇచ్చేవి తిరస్కరింపబడుతవి.

శ్రీ కె. సుందరయ్య :—(గన్నవరం) రేపు సాయంత్రం లోపు సాధ్యం కాక పోవచ్చు. 25 బిల్లులు వున్నాయి. వీటి నన్నింటిని చూడవలసి వుంటుంది. బిజినెస్ ఎడ్వైజరీ కమిటీలో కూర్చుని చర్చించి తగిన టైము కేటాయించాలి.

మిస్టర్ స్పీకర్ :—ఇది చిన్న విషయమే కనుక బిజినెస్ ఎడ్వైజరీ కమిటీకి అక్కర లేదు. 28వ తేదీనాడు 3 గంటల లోపు గౌరవ సభ్యులు కొత్త తీర్మానములను దాఖలు చేయ వచ్చు. 30–10–57వ తేదీన Supplementary Statement of Expenditure మీాదు జనరల్ చర్చ, 31–10–57 నాడు ఓటింగు జరుగుతుంది. 1–11–57నాడు సెలవు అయి నప్పటికి Appropriation Bill publish చేస్తారు. 4–11–57నాడు దానిపై చర్చ, తరువాత ఓటింగు జరుగుతుంది.

డాక్టర్ బి. గోపాలరెడ్డి :—ఇంతకు ముందు చర్చ, ఓటింగు ఒకే దినము జరుగు తుండేది. ఈ సప్లిమెంటరీబడ్జెట్‌లోనివన్నీ చాలా వివాదాంశాలు కాబట్టి ఒక దినం చర్చ ఒక దినము ఓటింగు జరిపించకుండా ఒక దినమే ఏర్పాటు చేయ గలిగితే బాగుంటుంది.

శ్రీ పిల్లల మర్రి వెంకటేశ్వర్లు (నందిగామ) :—చర్చకు ఇంకా ఎక్కువ రోజులు కేటాయిస్తే బాగుంటుంది.

మిస్టర్ స్పీకర్ :—చెప్పినదేదో చెప్పాను. కనుక గౌ. మంత్రిగారు, గౌ. సభ్యులు దానిని మన్నించి ఆచరించాలని కోరుతున్నాను.

Motion for Change in the Order of Business

The Chief Minister (Sri N. Sanjiva Reddi) : Mr. Speaker Sir, under Rule 32 (3) of the Assembly Rules, I move that the Madras Estates (Abolition and Conversion into Ryotwari) (Andhra Pradesh Second Amendment) Bill, 1957 (as reported by the Select Committee) be taken up first and that the Madras Estates (Abolition and Conversion into Ryotwari) (Andhra Pradesh Amendment) Bill, 1957 (as reported by the Select Committee) be taken up later.

Mr. Speaker : The question is :

"That the Madras Estates (Abolition and Conversion into Ryotwari) (Andhra Pradesh Second Amendment) Bill, 1957 (as reported by the Select Committee) be taken up first and that the Madras Estates (Abolition and Conversion into Ryotwari) (Andhra Pradesh Amendment) Bill, 1957 (as reported by the Select Committee) be taken up later.

The motion was adopted.

The Madras Estates (Abolition & Conversion into Ryotwari) (Andhra Pradesh Amendment) Bill 1957.

**Sri K. Venkata Rao* : Sir, I beg to move that the Madras Estates (Abolition and Conversion into Ryotwari) (Andhra Pradesh Second Amendment) Bill, 1957 as reported by the Select Committee be taken into consideration at once."

ఈ బిల్లును సెలక్టు కమిటీవారు తయారు చేసిన ప్రకారం సభవారి ఎదుట పెట్టి ఇప్పుడే దీనిని గురించి చర్చ జరిపించవలసినదని నేను కోరుతున్నాను. ఈ బిల్లు 13–4–57 తేదీనాడ సెలెక్టు కమిటీకి యివ్వబడినది. 31–7–57వ తేదీనాడు సెలక్టు కమిటీ రిపోర్టు, గౌ. సభ్యులక సమర్పింపబడినది. ఈ బిల్లులో ముఖ్యంగా రెండు సెక్షన్‌లను గురించి వివరాలు ఉన్నాయి. అవి మద్రాస్ జమీందారీల రద్దు చట్టంలోని 9, 15 సెక్షన్‌లకు సంబంధించినది. ఇందులో 9వ సెక్షన్ కొన్ని యీనాం గ్రామాలను ఈనాం ఎస్టేట్లుగా పరిగణించుటకు సంబంధించినది. గౌ. సభ్యులందరి సౌకర్యం నిమిత్తం ఈ యీనాం బిల్లులకు సంబంధించిన సెక్షన్‌లు, వాటిలో ఇప్పుడున్న పరిస్థితి, జరుప బోయే సవరణలు అన్నీ ఒక చోట ముద్రించి దానిని సభ్యులకందరికి పంచి పెట్టించాము. దానిని చూచుకోవచ్చు. ఇక ముందు చర్చకు వచ్చే మూడు బిల్లులలోని సెక్షన్‌లు అన్నీ దానిలో ఉన్నాయి.

9వ సెక్షన్ ప్రకారం ఒక సెటిల్‌మెంటు ఆఫీసరు ఏ గ్రామము యీనామ్ ఎస్టేట్ అన్నది నిర్ణయించవలసి యున్నది. అయితే ఆ నిర్ణయం సరిగా లేక పోయినట్లయితే **any person** ఏ మనిషయినా ట్రిబ్యునల్‌కు అప్పీలు చేసుకోవచ్చు. అయితే **'any person'** అనే మాటలలో **'Government'** అనే అర్థం ఇమిడి లేదు కనుక ప్రభుత్వం చేసిన అప్పీలును కోర్టువారు కొట్టివేశారు. మళ్ళీ అప్పీలు చేసుకునే హక్కు లేకుండా చేశారు.

జమిందారీ గ్రామాలలోని పోరంబోకు, పుంత మొదలైనటువంటి **communal property** (ప్రజా సముదాయానికి సంబంధించిన సమిష్టి ఆస్తి) ఉన్నది. ఆ భూములను రైత్వారీ పట్టాగా ఇవ్వవలసినదని జమీందార్లు దరఖాస్తు పెట్టుకోవచ్చు. ఆ భూములు **communal properties** అవునా కాదా అనే విషయం సెటిల్‌మెంట్ ఆఫీసర్ నిర్ణయించవలసి యున్నది. ఆ నిర్ణయం మీద ట్రిబ్యునల్‌కు అప్పీలు చేసుకోవచ్చు. అయితే ఇందుకు సంబంధించిన 15వ సెక్షన్‌లో కూడా **'any person'** అనే మాటలే ఉపయోగించ బడ్డాయి. అందువల్ల గవర్నమెంటు వారు చేసే అప్పీలు కొట్టి వేయడానికి వీలు కలిగింది. ట్రిబ్యునల్ ఇచ్చిన తీర్పు గురించి ఎవరు కూడా దావా వేయడానికి వీలు లేదు. **Shall not be questioned in a Court of law** అని శాసనంలో ఉన్నది. కాబట్టి దానికి సవరణ చేయవలసిన ఆవశ్యకత ఏర్పడింది.

ఇప్పుడు **'Under Tenure Estates** అని **Inam Tenure Estates** అని రెండు రకములున్నవి. సెటిల్‌మెంటు ఆఫీసర్ ఒక గ్రామం **Inam Estate** అని చెబితే ప్రభుత్వం దానికి కాంపెన్‌సేషన్ హెచ్చుగా యివ్వవలసి వుంటుంది. **Under Tenure Estate** అని చెబితే ప్రభుత్వం ఇవ్వవలసిన కాంపెన్‌సేషన్ తక్కువ అవుతుంది. గవర్నమెంటువారి

రికార్డుల ప్రకారం **Under Tenure Estate** అని ఋజువు చేయడానికి తగినటువంటి లేఖలు ప్రభుత్వం వద్ద ఉన్నాయి. కాని అప్పీలుచేసుకొనే శక్తి శాసనంలో కలుగ జేయబడలేదు. కనుక శాసనాన్ని సవరించి ఆ శక్తిని తెచ్చుకోవలసి వున్నది.

కొంతమంది జమీందార్లు పోరంబోకులు, పుంతలు, గయాళి భూములు అన్నీ కూడా పట్టాలు క్రింద యివ్వమని దరఖాస్తులు పెట్టడం, కొంతమంది సెటిల్‌మెంటు ఆఫీసర్లు వాటిని అంగీకరించడం జరిగింది. ఆ భూములు అందరికి చెందిన "communal property" వాటిని గురించి రైతులు అప్పీల్సు చేయలేరు. ధనం లేక పోవడం, ఆ భూములువాళ్ళవి కాక పోవడం ఇందుకు కారణాలు కావచ్చు, అయితే ఆ భూములకు సంబంధించినంతవరకు "interested party" ఒక్క గవర్నమెంటు తప్ప ఎవరూ లేరు. అటువంటి కేసులపై అప్పీలుకు వెళ్ళ లేక పోయినట్లయితే గవర్నమెంటుకు దండుగ వస్తుందని ఇప్పుడు తెలిసింది. ఇక ముందు వచ్చే జడ్జిమెంటుల విషయంలో జడ్జిమెంటు చెప్పిన ఒక ఏడాది లోపుగాను, ఇక వెనుకటి జడ్జిమెంటుల విషయంలో జడ్జిమెంటు ఎప్పుడు చెప్పినా ఈ బిల్లు శాసనం అయినప్పటినుంచి ఒక సంవత్సరం లోపుగాను, గవర్నమెంటు వారు యీ విషయం గురించి ట్రిబ్యునల్ దగ్గర అప్పీలు పెట్టుకొనడానికి యీ సవరణ బిల్లు ఉద్దేశింపబడినది.

ఈ పైన చెప్పిన రెండు కారణాలవల్ల ఈ సవరణ బిల్లు తేవలసి వచ్చింది. నాకు తెలిసినంత వరకు గవర్నమెంటు వారిదగ్గర ఉన్న సంజాయిషీని బట్టి పై రెండు సెక్షనులకు సంబంధం వుండే గ్రామాలు ఇవి.

అప్పీలు చేయవలసిన గ్రామాలు :

కృష్ణాజిల్లా :—

ఆకిరిపల్లి అగ్రహారం
నువ్వకొండపల్లి అగ్రహారం
గోకినపాడు

విశాఖపట్టణం జిల్లా :

శిర్లపాలెం
గంట్లాప్
చిన వందేపల్లి
ఇప్పాక
ధారాపాలెం

శ్రీకాకుళం జిల్లా :

నారాయణ వలస
అజ్జాడ అగ్రహారము

చింతపల్లిపేట
సేరిపేట
దువ్వాము
కొంచాడ

అపీళ్ళు కొట్టివేసిన గ్రామాలు (9వ సెక్షను క్రింద)

కర్నూలు జిల్లా:

మంచాల

అనంతపురంజిల్లా:

బండపల్లి
దిగువముండ్లపల్లి

చిత్తూరుజిల్లా:

తుమ్మలపల్లి కండ్రిక

గుంటూరు జిల్లా:

కేశవరప్పాడు
దండపాడు
పామిడిపాడు
లింగంగుంట్ల అగ్రహారము

(15వ సెక్షన్ క్రింద)

కృష్ణా జిల్లా:

తాలికోడు
వట్టిగుడిపాడు
మల్కాపురం
రేమళ్ళ
రామచంద్రాపురము 'నాలుగు కేసులున్నాయి'
తోపూడి 'పదహారు కేసులున్నాయి'

పశ్చిమ గోదావరిజిల్లా:

జట్లపాలెము 'రెండు కేసులున్నాయి'

చిత్తూరుజిల్లా:

రామచంద్రాపురం
ధొడప్పుండి

కొండల చెరువు
అన్నంపట్టు
మరువాడ
సోమాయపురము
కదిరి పురము
అడివిబవనారదు

అనంతపురంజిల్లా:

బుగ్గన పల్లి
సూరకలయాపేట
పెద్దపల్లి
కోటవి
పెద్దపల్లి

విశాఖపట్నం జిల్లా :

విజయనగరము జమీన్ఎస్టేటులో కొన్ని గ్రామాలు :
నరిక,
కొండకరనం
జగ్గమ్మపేట ' రెండుకేసులున్నాయి '

ఇదివరకు ... appeals చేసినా నేను చెప్పిన technical ground మీద dismiss చేసినవి :

కృష్ణాజిల్లా :

చల్లపల్లిజమీందారీతో 22 గ్రామాలు

వీటి కోసమని, ఇంకా ఏమన్నా తెలిస్తే తరువాత వాటిని గురించి చర్చ తీసుకోవలసి వుంటుంది. ఇదివరకు నేను చెప్పిన కారణాలవల్ల యీ బిల్లుకు ఆవశ్యకత కలిగినది. ప్రభుత్వంవారుపెట్టిన బిల్లును సెలెక్టు కమిటీవారు ఏకగ్రీవంగా ఆమోదించారు. దీనిని శాసనసభముందు తమందరి ఆమోదము నిమిత్తము ప్రతిపాదిస్తూ దీనిని ఆమోదించవలెనని సభవారిని కోరుతున్నాను.

Mr. Speaker : Motion moved :

"That the Madras Estates (Abolition and Conversion into Ryotwari) (Andhra Pradesh Second Amendment) Bill, 1957, as reported by the Select Committee be taken into consideration at once."

శ్రీ టి. ఎలమందారెడ్డి: అధ్యక్షా, భూస్వాములు కొనేసిన భూములను తిరిగి ప్రభుత్వం స్వాధీనము చేసుకొనడానికి ఉద్దేశింపబడినంతవరకూ ఈ బిల్లు ఆహ్వానింపదగ్గదే. జమీందారీలు రద్దు అయినా అనేక ప్రాంతములలో బినామీ ట్రాన్సుఫరులు చేసి భూములను కాజేయడానికి చేసిన ప్రయత్నాలను గురించి చాలా కేసులున్నాయి కాబట్టి ఆ విషయమై ప్రభుత్వం అప్పీలు చేయడానికి అవకాశము కల్గించడం మంచిదే. కాని ఈ సందర్భములో ఒక విషయాన్ని మీ ద్వారా ప్రభుత్వ దృష్టికి తీసుకొని వస్తున్నాను. జమీందారీలు రద్దు అవుతున్నాయని తెలిసి జమీందార్లు కమ్యూనల్ పోరంబోకులు,—గ్రామానికి పనికివచ్చే భూములను,—తమకు సంబంధించిన వారికి, తమ బంధువులకు, బినామీ పట్టాలు సృష్టించి ఇచ్చారు. ఆ సందర్భంలో గ్రామప్రజలు డబ్బు ఖర్చుపెట్టి ఆభూముల కొరకుపోరాడటం జరిగింది. అవన్నిపరిశీలించి ప్రభుత్వమే వాటి విషయంలో పోరాడి కమ్యూనల్ పోరంబోకులు గ్రామప్రజలకు లాభదాయకంగా ఉండేటట్లు చేయాలని నేను మనవి చేస్తున్నాను. ఉదాహరణకు కనిగిరి తాలూకాలో చాకిరాల అనే గ్రామంలో జమీందారు చట్ట విరుద్ధంగా ఒక భూస్వామికి, ఆ ఊరిలోవుండే పోరంబోకులు, చెరువులు, గ్రామ ప్రయోజనాలకు పనికి వచ్చేవాటిని ఇచ్చినందువలన, ఆ గ్రామ ప్రజలు తమ డబ్బును ఖర్చుపెట్టి, ఆ పోరంబోకులను ప్రభుత్వ ఆస్తిగా మార్చటానికి పోరాడుతున్నారు. జమీందారీలు రద్దు అయిన తరువాత ఇటువంటివి చాలా ప్రాంతాలలో జరిగుతున్నాయి. అవన్ని, సెటిల్‌మెంటు ఆఫీసు ద్వారానైనా ప్రభుత్వం సేకరించి వాటి విషయంలో బాధ్యత తీసుకొని . contest చేయాలని మీ ద్వారా ప్రభుత్వమునకు మనవి చేస్తున్నాను. కొన్నికొన్ని ప్రాంతాలలో జమీందార్లు తమకు హక్కులేని కమ్యూనల్ భూములు, సెక్షన్లు 12, 13, 14 ల క్రింద వచ్చే భూములు, తమ స్వంత భూములని భ్రమలు కలుగజేసి, వాటిని పేదరైతాంగానికి అమ్మి డబ్బు రాబట్టుకొన్న సందర్భాలు ఉన్నాయి కొబట్టి ప్రభుత్వం అప్పీలు చేసేటప్పుడు ఇట్లాంటివన్ని దృష్టిలో పెట్టుకు చేయాలని మనవి చేస్తున్నాను. ఎందువలనంటే ఆ గ్రామాలలో ఉన్న ప్రజలకు, రైతాంగానికి ఈ చట్టాలు ఏమీ తెలియనందున జమీందార్లకు చట్టరీత్యా హక్కు లేకపోయినా వారికి డబ్బుచెల్లించి రైతులు పట్టాలు పొందినారు కాబట్టి, వాటిని ప్రభుత్వం పరిశీలనచేసి అటువంటి పేద రైతాంగానికి నష్టం కలగకుండా చేయాలని కోరుతున్నాను. లేనిచో జమీందారులు చేసిన అన్యాయానికి తోడుగా ప్రభుత్వం కూడా పేద రైతాంగానికి నష్టం కల్గించే విధంగా తయారవుతుంది కాబట్టి ఆ విధంగా చేయకుండా అటువంటి పేదరైతుల విషయం సానుభూతితో ఆలోచించి న్యాయం కలుగజేయాలని కోరుతున్నాను. కమ్యూనల్ పోరంబోకులకు జమీందార్లు ఇచ్చిన బినామీ పట్టాలకు, గ్రామ ప్రజలు contest చేసిన సందర్భంలో, సెటిల్‌మెంటు ఆఫీసరు, డైరెక్టరు, రెవిన్యూ బోర్డు—వీరందరు కూడ, ప్రజలకు అనుకూలంగా, ఆ భూములు గ్రామ పోరంబోకులని నిర్ణయించిన సందర్భంలో, కొంతమంది తమకున్న పలుకుబడిని వినియోగించుకొని, పోలీసు సహాయంతో వాటిని గ్రామ ప్రజలకు వదలకుండ తమ క్రిందనే ఉంచుకొనుటకు ప్రయత్నించటం జరిగింది. అది ప్రభుత్వ దృష్టికి తెచ్చినా వాటి విషయంలో తగినశ్రద్ధ వహించలేదని మనవి చేస్తున్నాను. గ్రామ సాముదాయక భూముల విషయంలో రైతులు కష్టపడి పోరాడి విజయాలు సాధించినందుకు మనము ఎంతో సహాయం చేయవలసి యుంటుంది. గ్రామ పోరంబోకులని ఒకసారి నిర్ణయం జరిగిపోయిన తరువాత, అవి ఏ ఒకవ్యక్తి క్రిందనో ఉండకుండా, గ్రామ

ప్రజల అనుభవంలోకి వచ్చేటట్లుగా ప్రభుత్వం వెంటనే తగుచర్య తీసుకోవలసిన అవసరం ఉన్నది. రైతులు తమకు తెలియక డబ్బుయిచ్చి, కొన్నటువంటి భూముల విషయంలో కూడ ప్రభుత్వ సానుభూతితో ఆ విషయాలన్నింటిని సమగ్రంగా పరిశీలించి పేద రైతులకు నష్టం కలుగకుండా ఆలోచించి చేస్తారని మనవిచేస్తూ విరమిస్తున్నాను.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య (సత్తెనపల్లి): అధ్యక్షా, ఈ బిల్లు తీసుకురావటం చాలా సంతోషించదగిన విషయం. దీనివల్ల గవర్నమెంటుకు అప్పీలుచేసే అధికారం వస్తుంది. గవర్నమెంటు అధికారం తీసుకొని నష్టపడ్డ రైతుకు సహాయంచేయుట చాలా బాగా ఉన్నది. ఇదివరకు ట్రిబ్యునల్ కు తీసుకుపోయే అవకాశంలేక వదిలిపెట్టినవి కొన్ని ఉన్నవి. గవర్నమెంటు రెంట్ రిడక్షన్ ఆక్టు క్రింద డిక్లేర్ చేసినవి వాటి మీద ఇప్పటికి కూడ కోర్టులలో పేచీలు జరుగుతున్నటువంటి ఎస్టేటు లాండ్ ఆక్టు క్రింద ఉన్న చిన్న గ్రామాలు—ఈనాములు అని గాని, అగ్రహారాలు అనిగాని ఏమని పిలిచినా సరే—కొన్ని ఉన్నవి. వాటి విషయం కూడ కలిపే ప్రయత్నం చేయాలి, గవర్నమెంటు కొన్నిచోట్ల కంటెస్ట్ చేస్తున్నది. మొట్టమొదట వారు రెంట్ రిడక్షన్ ఆక్టు క్రింద నోటిఫై చేశారు. ట్రిబ్యునల్ లో వారు కంటెస్ట్ చేశారు కాని కంటెస్ట్ చేసే అధికారం లేదని ట్రిబ్యునల్ తోసివేసింది. ఇప్పుడు latest గా వచ్చిన ఆక్టుల ఫలితంగా రైతులకు అధికారం వచ్చియున్నది. కాని వారికి సరాసరి అప్పీల్ చేసుకొనే అవకాశంలేకుండా ఉన్నది. అయితే గవర్నమెంటు అప్పీలుచేస్తే అభ్యంతరం వచ్చింది. కనుక ఇప్పుడు సవరణ ద్వారా "గవర్నమెంట్" అనేపదము చేరుస్తున్నారు. కాని కొన్ని కోర్టులలో వాయిదా క్లైమ్ బార్ అయినది కనుక తీసుకొనుటకు వీలులేదని (disallow చేస్తున్నారు. ఆ implications detailed గా సరాసరి చెప్పలేకపోయినా ఉన్న యాదార్థం మీద్వారా వారిముందు పెడుతున్నాను. వారికి కూడా అవకాశం ఇచ్చి ట్రిబ్యునల్స్ కు పోయేందుకు వీలయ్యేటట్లు చేయాలని కోరుతున్నాను. ఎస్టేటు లాండ్ ఆక్టు క్రింద ఎస్టేట్లుగా డిక్లేర్ అయి రెంట్ రిడక్షన్ ఆక్టు ప్రకారం నోటిఫై చేసిన గ్రామాలలో రెంట్ వసూలు చేస్తూంటే దానిమీద సివిల్ సూట్ తీసుకువచ్చి అగ్రహారందార్లు హెచ్చు డబ్బు వసూలు చేస్తున్నారు. గవర్నమెంటు తాము నోటిఫై చేశారుగనుక రెంట్ రిడక్షన్ ఎప్పుడైతే అప్లై అయినదో, ఎబాలిషన్ ఆక్టు క్రిందకు వచ్చినపుడే రెంట్ రిడక్షన్ వర్తిస్తుంది గనుక రెండింటికి సమన్వయం అవుతుంది, ఇదే నడుస్తుందని చెబుతున్నారు. రైతులవద్ద మాత్రం ఇటు ఎస్టేట్సు లాండ్ ఆక్టు అమలు జరగడంలేదనే కారణంవల్ల ట్రిబ్యునల్ ను తోసేసిందనే కారణంతో అగ్రహారందార్లు కూడ వసూలు చేస్తున్నారు. గవర్నమెంటువారు నోటిఫై చేశారుగనుక ట్రెజరీలో కట్టకపోతే నష్టంవస్తుందని గవర్నమెంటు చెపుతున్నారు. ప్రభుత్వ ఉద్దేశం సమంజసమేకాని వారు ఇద్దరిమధ్య నలుగుతున్నారు. రైతులకు రక్షణ ఇవ్వాలనే ఉద్దేశంతోనే ప్రభుత్వం నోటిఫికేషన్ ఇచ్చారు. కాని law లో ఉన్నవేచివలన వీళ్ళు ట్రిబ్యునల్ కు పోయి, ట్రిబ్యునల్ చేత "మీదే" అనిపించుకున్నారు. రెంట్ రిడక్షన్ ఆక్టు క్రింద డిక్లేర్ అయినందువలన, దానిని ప్రభుత్వం తోసివేయటానికి వీలులేని పరిస్థితి వచ్చినందున ఆవతలనుంచి [illegible]. అయితే రెంట్ రిడక్షన్ ఆక్టు క్రింద నోటిఫై చేసిన వాటికి మినహాయింపు [illegible] అని [illegible]. [illegible] కొన్ని [illegible] నేను [illegible] చేసిన

వాడనౌతాను. ఎవరూ అట్లా కోరరు. ప్రభుత్వం కూడ కోరదు. మద్రాసు రాష్ట్రంలో మనం కలసియుండగా ఆఖరు రోజున ఒక బిల్లు తెచ్చారు. దానిని తోసివేశాం. ఆ తరువాత మనం వచ్చేసేటప్పుడు ఇట్లాంటి బిల్లు తీసుకురావలెనని ప్రయత్నం చేశారు. దానిలో ఇంకొకటి కలిపారు. ఒకటి రైతులకు ఉపయోగపడేది, ఇంకొకటి రైతులు నష్టపడేది చేర్చారు. ఒకసారి నోటిఫై చేస్తే దానిని రద్దుచేసే అవకాశం ఇవ్వకూడదని అడిగాము. కాని రాజాజీగారు సుబ్రహ్మణ్యంగారు ఒకమాట చెప్పారు. రెండూ మొత్తంగా కలిసి మింగండి, లేకపోతే మొత్తంగా కలిసి కక్కండి అని అన్నారు. ఒకటి తీసుకొని మింగడానికి వీలులేదు, మరొకటి కక్కటానికి వీలులేదు—అన్నారు. స్వంత కమతాలకు కూడ ప్రభుత్వం వ్యాజ్యంవేసి తీసుకొన వచ్చునని ఒకభాగం; రెండవది—రెంట్ రిడక్షన్ ఆక్ట్ క్రింద నోటిఫై చేసినది రద్దు చేయటానికి అధికారం ఉంటుంది—అన్నారు. మేము కోరినది—రెంట్ రిడక్షన్ ఆక్టు క్రింద నోటిఫై చేసినది వదలిపెట్టండి, స్వంత కమతాలకు సంబంధించిన సెక్షన్ ఉంచండి—అని అడిగాము. చివరకు మింగితే రెండూ మింగండి, లేకపోతే లేదని వదలిపెట్టారు. దానిని అమలులోకి తీసుకురాలేదు. ఇంతవరకు దానిని తీసుకురాకపోవడం చాలా మంచిది. నోటిఫైడ్ ఎస్టేట్సు—అమలు జరిగితీరాలని అభిప్రాయం ఉన్నది. నేను ప్రభుత్వంతో అంగీకరిస్తాను. కాని అమలు జరిగేటప్పుడు వచ్చేచిక్కులు ప్రభుత్వ దృష్టికి తీసుకురాకపోతే చాలా అన్యాయం జరుగుతుంది. ఆ నోటిఫికేషన్ కూడ దీని క్రిందకు వస్తుందా? రాదా? మా జిల్లాలో ఇప్పటికి కూడ కొన్ని కేసులు ప్రతిరోజు కోర్టుల పాలవుతున్నాయి.

శ్రీ కె. వెంకటరావు: అదీ ఈ బిల్లుకు సంబంధించినది కాదు. ఎబాలిషన్‌కు సంబంధించినది. దానిని ఎల్లుండి మనము చర్చించేటప్పుడు ఆలోచిద్దాము.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య: నాకు అనుమానం వచ్చింది. అది తీరిస్తే సరిపోతుంది. ఇప్పుడు గవర్నమెంటుకు అధికారం ఇస్తున్నాము; ఆ అధికారం రైతుకు కూడా ఉన్నదా?

శ్రీ కె. వెంకటరావు: అది ఇదివరకే ఉన్నది.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య: అయితేసరే. నేను ఇంతకుముందు మనవిచేసిన difficulty తరువాత చూస్తామన్నారు కాబట్టి ఇంతటితో ముగిస్తున్నాను.

*శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు (నందిగామ):—అధ్యక్షా, ఇప్పుడు ప్రవేశపెట్టిన బిల్లు చాలా ముఖ్యమైనటువంటిది, చాలా అవసరమైనటువంటిది అని మేము అభిప్రాయ పడుతున్నాము. ఈ రోజున అనేక మంది జమీందార్లు గవర్నమెంటుకు చెందవలసిన భూమిని, ప్రజలయొక్క సాముదాయకమైన భూమిని, స్వంత ఆస్తి క్రింద చేసుకొని ఆ భూమిని అమ్ముకొంటున్న ఘటనలు ఉన్నాయి. వాటిని గురించి జోక్యం కలిగించుకోలేని పరిస్థితిలో ప్రభుత్వం ఉండి పోయింది. ఆ భూములు గురించి అప్పీలు చేసుకోలేని పరిస్థితిలో ప్రభుత్వము వుండినది.

ఈ సందర్భములో మంత్రిగారు కొన్ని గ్రామాల పేర్లు చదివారు. "పరిష్కారం చేయువలసిన కేసులు కొన్ని వున్నాయి, గవర్నమెంట్ అప్పీల్ చేయువలసిన కేసులున్నాయి." అని వారుచెప్పారు. కాని మంత్రిగారు చాలా తక్కువ లిస్టు మాత్రమే చదివారు. ఇట్లాంటి కేసులు చాలా వున్నాయి.

కృష్ణా జిల్లాలో ఒక్క నందిగామ తాలూకాలో ఇద్దరు జమీందార్లు ఉన్నారు. 'ముత్యాల' 'మునగాల' జమీందార్లు అనే వారిద్దరు ఉన్నారు. వారి విషయంలో చూస్తే, ఇప్పటికే చాలా కేసులు ఉన్నాయి. మంత్రిగారికి ఇటీవల ఆ కేసులు గురించి ఒక పిటీషన్ వ్రాసి ఇచ్చాను. అక్కడ ఉన్నటువంటి జమీందార్లు ఏఏ గ్రామాలలో ఏ విధంగా ప్రభుత్వానికి, ప్రజలకు సంబంధించిన భూములను అమ్మారో, అమ్ముతున్నారో ప్రభుత్వ దృష్టికి తీసుకురావచ్చాను. కొంతమంది పేద రైతులు ఆ భూములు కొనుక్కొన్నారు. అంతే కాకుండా, ఆ జమీందార్లు తమయొక్క బంధువుల పేరనో, తమయొక్క గుమస్తాల పేరనో బినామీ గా ట్రాన్సుఫర్సు పెట్టిన ఘటనలు కూడాచాలా వున్నాయి. ఇవన్నీ ప్రభుత్వం ఎంతో శ్రద్ధగా పరిశీలిస్తేగాని, ప్రజలకు సరిగా న్యాయం చేయలేక పోతుందని నేను అనుకొంటున్నాను. ఈ ఇద్దరి జమీందారులకు అక్కడి అడవుల మీద ఏవిధమైన అధికారం లేకపోయినప్పటికీ వారు "షవిగ్రేజింగ్ గ్రౌండ్స్" గా ఉన్నాయని చెప్పి అక్కడి చెట్లను కొట్టేసి, ఆ భూములను కూడా అమ్మిన ఘటనలు ఉన్నాయి. ఆ విధంగా జమీందారులు అమ్మిన భూములను కొంతమంది రైతులు కనుక్కోవటం జరిగింది. జమీందార్లు రైతులకు అమ్మిన పొలాలను ప్రభుత్వం రైతులనుంచి లాక్కోకుండా జమీందారులు రైతులనుంచి ఎంతడబ్బు అయితే వసూలు చేశారో, అంత డబ్బు తిరిగి రైతులకు ఇప్పించటమో, లేదా ప్రభుత్వమే ఆ డబ్బును జమీందారులనుంచి తీసుకోవటమో చేయవలసిన అవసరము వున్నదని నేనుచెబుతున్నాను. ప్రభుత్వం జమీందార్లనుంచి ఆ భూములను లాక్కోవటం చాలా అవసరము. "అయిపోయిందేదో అయిపోయింది" అని జరిగి పోయిన కేసులను వదలి వేయటం మంచిది కాదని నేను అనుకొంటున్నాను. నందిగామ తాలూకా బొబ్బిళ్ళ పాడు అనే గ్రామంలో ఉన్న గ్రేజింగ్ గ్రౌండ్‌ను జమీందారు ఈ రోజున అమ్మకానికి పెట్టాడు. పశువుల మేతకోసం ఉపయోగించబడే ఆ భూమిని కూడా అమ్మటానికి ప్రయత్నిస్తున్నాడన్నమాట.

ఇప్పుడు ప్రభుత్వంయొక్క విధ్యుక్తధర్మం ఒకటి వున్నది. ప్రభుత్వం వెంటనే పూర్వం ఎస్టేటు గ్రామాలుగా వున్నటువంటి గ్రామాలలో టామ్ టామ్ వేయించి "జమీందార్లు అమ్మే భూమిని ఎవరూ కొనుక్కోకూడదు" అని అక్కడి ప్రజలందరకు తెలియ చేసి, జమీందార్లు ఆ భూములు అమ్ముకోకుండా, చర్యలు తీసుకోవాలి. అమాయక ప్రజలు ఉన్నటువంటి యీ రోజుల్లో, భూదాన ఉద్యమం ఉన్నటువంటి యీరోజుల్లో ఏదో విధంగా భూమి వచ్చిందికదా అనే ఉద్దేశంతో ప్రజలు ఆ భూములు తీసుకోటానికి తయారుగా వున్నారన్నది సత్యము. దీనిని అవకాశంగా తీసుకొని జమీందార్లు తమకు చెందనటువంటి భూమిని అమ్ముకొని లక్షల రూపాయలు సంపాదించుకుంటున్నారు. ప్రభుత్వము దీనిని వెంటనే అరికట్ట వలసిన అవసరం వున్నది.

కంచెర్ల గ్రామంలో ఒక చెరువు ఉన్నది—ఆ చెరువుపైన జమీందారుకు ఏ విధమైన హక్కులేదు. కాని 1907 వ సంవత్సరంలో జమీందారు భార్యపేర ఒక పట్టా పుట్టించి, దానిని అమ్మచూశాడు. ప్రభుత్వం దానిని నామినల్‌గా మాత్రమే కంటెస్ట్ చేసింది. ప్రభుత్వాన్ని ఎలా గెలిపించాలి, ఎలా న్యాయం కలుగజేయాలి అన్నదృష్టి లేకుండా బుద్ధి పూర్వకంగా, జమీందారుకి ఎలా లాభం కలుగచేయాలనే దృష్టితో కాలొచేపడి చేసిన ఘటనలు అనేకం ఉన్నాయి. అటువంటి వాటిని గురించి తిరిగి పునరాలోచన చేయవలసి ఉంది—ఇటువంటి

కేసులన్నింటి గురించి తిరిగి పునఃపరిశీలన చేయించవలసిన అవసరం ఉన్నదని నేను ప్రభుత్వానికి తెలియజేస్తున్నాను. 6 వందల ఎకరాలు ఉన్న కంచెర్ల చెరువులో, దాదాపు 4 వందల ఎకరాలు అప్పుడే జమీందారుకు పట్టా ఇవ్వబడ్డది. మిగిలిన 2 వందల ఎకరాలకోసం ఇంకా తంటాలు పడుతున్నాడు. ఆ నాలుగు వందల ఎకరాలు అమ్మటానికి కూడా ప్రయత్నిస్తున్నాడు.

మునగాల ఎస్టేటులో చూస్తే,—ట్రిబ్యునల్, సెటిల్‌మెంటు ఆఫీసరూ కూడ జమీందారుతో "నీకు ఆభూమి మీద హక్కులేదు" అని అన్నప్పటికీ "నాకు పొజిషన్ హక్కు ఉన్నది కనుక, ఆ పొజిషన్ హక్కును అమ్ముతున్నానని" చెప్పి ఆ జమీందారు భూములను అమ్ముతున్నాడు. ఈ విధంగా జమీందార్లు తమకు చెందనటువంటి భూములను విక్రయిస్తున్నారు. అది మా జిల్లాలో చాలా ఎక్కువగా, పెద్ద ఎత్తున సాగుతున్నది. దీనిని అరికట్టటానికి ప్రభుత్వము వెంటనే చర్యలు తీసుకోకపోతే, మనం ఎంత సదుద్దేశంతో ఈ యాక్టు పాస్ చేసినప్పటికీ ఉపయోగం ఉండదు. కాబట్టి ప్రభుత్వము వెంటనే అటువంటి అక్రమ చర్యలను అరికట్టకపోతే, ఈ చట్టం పూర్తిగా నిరుపయోగం అవుతుందనే భయం నాకు ఉన్నది—అందుచేత ప్రభుత్వం వెంటనే ఈ చట్టమును అమలు జరపటానికి పూనుకోవాలని నా ఉద్దేశము. ఇప్పుడు అమలు జరుగుతూన్న పద్ధతులు చూస్తే ఒక విషయం మనకు తెలుస్తుంది—ఈ చట్టాన్ని అమలు పర్చవలసిందిగా అక్కడి కలెక్టరుకో, తహసీల్‌దారుకో వ్రాస్తారు. వారికి ఇంప్లికేషన్సు ఏవిటో తెలియవు. తెలిసినా కూడ, 'ఎంతవరకు చేస్తారో', అనేటటువంటి నమ్మకం ఉండటం కూడా కష్టము. కరెక్టు ఇన్ఫర్మేషన్ తీసుకువచ్చి, ఏవిధంగా ప్రభుత్వానికి నష్టము కలుగకుండా చేయాలి అన్నది ఆలోచించి, అందుకు సరియైన విధంగా చర్యలు తీసుకోవలసి ఉంటుందని నేను తెలియజేస్తున్నాను. అందుకు అనుగుణంగా మనం ఈ చట్టానికి సవరణలు తీసుకు రావలసి ఉన్నది. ఇప్పుడు ఈ చట్టానికి ప్రభుత్వం తెచ్చిన సవరణలు సరిపోవు. పూర్వము ఉన్నటువంటి ఎస్టేటు ఎబాలిషన్ యాక్టులోనే తిరిగి సవరణ చేయవలసినటువంటి డిఫెక్ట్సు ఉన్నాయి. "పర్సనల్ కల్టివేషన్"కు ఇచ్చిన డిఫినిషన్ చాలా డిఫెక్టివ్ గా ఉన్నది.

అంతేకాకుండా ఇప్పుడు జమీందారులవి పెద్దపెద్ద భవనాలు ఉన్నాయి. 1948 వ సం. లో మంత్రిగారు మొదట ఆ బిల్లును ప్రవేశపెట్టినపుడే నేను ఆ విషయాలు వారి దృష్టికి తీసుకువచ్చాను. "పెద్దపెద్ద భవనాలలో ఒక్కొక్కగది మాత్రమే జమీందారు ఉపయోగించుకొంటున్నారు—అటువంటి పెద్దపెద్ద భవనాలన్నీ ఉపయోగ పడకుండా అట్లాగే పడివున్నాయి. అవి ప్రభుత్వానికి రాకుండా పోతున్నాయి." అని నేను చెప్పాను. అప్పుడు శాసన సభలో మాపక్షం తరఫున నేను ఒక్కడనే కావటంవలన నామాట ఎవరూ వినిపించుకోలేదు.

శ్రీ కె. వెంకటరావు: ఇద్దరు ఉన్నారండి.

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు: ఒకరు ఆనాడు absent అయ్యారులెండి. (నవ్వు).

"మాకు ఆ చట్టమువల్ల ఒక భవనం కూడా రాదని" నేను అప్పుడు చెప్పాను. మేము వేసిన ఒక ప్రశ్నకు జవాబు చెబుతూ గోపాలరెడ్డిగారు "మాకు వచ్చినటువంటి భవనం

కూడా ఉన్నదో, లేదో" అని అన్నారు. ఒక్క భవనాన్ని ఒయినా ఎందువల్ల సంపాదించ లేకపోయామన్నది ఆలోచించాలి. అందుకు సంబంధించిన సెక్షన్ గురించి పునరాలోచించ వలసిన అగత్యం ఉన్నది—తిరిగి అందుకు తగిన సవరణలు చేయవలసి ఉన్నది—ఈనాడు నేషనల్ కన్‌స్ట్రిక్షన్ కార్యక్రమాల్లో ముఖ్యంగా బిల్డింగ్స్ కన్‌స్ట్రిక్షన్ కూడా ఒక కార్యక్రమంగా ఉన్నది—ఇవాళ అనేక భవనాలు వేస్ట్‌గా పడివున్నాయని నాకు తెలుసు. పెద్ద పెద్ద భవనాలు గ్రామాల్లో ఎవరూ కొనుక్కోలేరు. జమీందార్లయినా, వాటిని మెయిన్‌టేయిన్ చేయటం చాలా కష్టం. ఆ భవనాల కప్పలు ఊడదీసుకొని, పట్టణాలలో పెద్ద పెద్ద భవనాలు కట్టటానికి జమీందారులు తయారవుతున్నారు. వీటన్నింటిని అరికట్టటానికి వీలుగా ప్రభుత్వం వెంటనే ఆ చట్టానికి సవరణలు తీసుకురావలసి ఉన్నది. అందుకొరకు నేను మంత్రిగారి దృష్టికి ఈ విషయాలు తీసుకు వస్తున్నాను.

ఇప్పుడు తీసుకువచ్చిన ఈ చట్టాన్ని ఎప్పుడో pass చేసి ఉన్నట్లయితే, జమీందారులు ఈ రోజున అనేక లక్షల ఎకరాలు అమ్ముకోకుండా ఉండేవారు. ఈనాడు జమీందార్లు ఎన్నివేల ఎకరాలు తమ స్వంత కమతాల క్రింద మార్చారో ఆలోచించాలి. మంత్రిగారు ఇవన్నీ పరిశీలన చేయవలసి ఉన్నది. జమీందార్లు ఆ భూములను ఏవిధంగా మార్చారు, అన్నది తెలుసుకోవటం కష్టమైన విషయంకాదు. ఆ విధంగా తెలుసుకోవటం చాలా తేలికైన విషయము. జమీందార్లు ఆ భూమినంతా స్వంత కమతాలుగమార్చి, ఈ రోజున లాండ్ సీలింగ్ క్రింద కూడా రాకుండా చేసుకోటానికి, చక్కెర ఫ్యాక్టరీల క్రింద, వాటి క్రింద వీటిక్రింద కోఆపరేటివ్ సొసైటీలు form చేసి, ఇండస్ట్రియల్ ప్రాపర్టీ క్రింద మార్చి, పెట్టుకొన్నటువంటి ఘటనలు కూడా ఉన్నాయి. జమీందారులు కాజేసిన ప్రభుత్వ ఆస్తిని, ప్రజల ఆస్తిని తిరిగి రాబట్టటానికి ప్రభుత్వం వెంటనే తగిన చర్యలు తీసుకొని, అందుకు కావలసిన సవరణలు ప్రవేశ పెట్టాలని కోరుతున్నాను.

ఎస్టేటు ఎబాలిషన్ యాక్టు pass అయి చాలాకాలం అయినప్పటికీ జమీందార్ల యొక్క భవనాన్ని ఒక్కటి అయినా తీసుకోలేక పోయామంటే, ఆ యాక్టు pass చేసిన ఉద్దేశం ఎలా ఉన్నప్పటికీ, దానిని అమలు జరుపుతున్నామని ఎంతగా చెప్పినప్పటికీ, ఫలితం శూన్యం అన్నసంగతి బోధపడుతుంది.

చెరువుల విషయం ఉన్నది. ముత్యాల ఎస్టేటు జమీందారుని చూస్తే నాకు ఆశ్చర్యం వేస్తుంది. 1908 వ సం॥లో మహారాణి పేరిట ఆ చెరువుకు పట్టా ఇచ్చారు. ఆవిడపేర ఉన్నటువంటి ఈ భూమిని ఈనాడు విక్రయం చేయిస్తున్నాడు. ఇటువంటి కేసులు కొన్ని ఉన్నాయి. వీటన్నింటిని మనం జాగ్రత్తగా పరిశీలిస్తేగాని, ఈ చట్టాన్ని సరిగా సవరించలేము. అక్కడ ప్రాక్టికల్‌గా ఏమి జరుగుతోందనేది—మనం సరిగా తెలుసుకొన్నప్పుడే ఈ చట్టమునకు సక్రమంగా సవరణలు చేయగలుగుతాము. ఈ చట్టానికి సరైన సవరణలు చేయాలనే ఉద్దేశంతో ఇటువంటి ముఖ్యమైన ఘటనలను మంత్రిగారి దృష్టికి తీసుకువస్తున్నాను. ఇంతకన్నా ఎక్కువ విషయాలు మంత్రిగారి దృష్టికి తెచ్చి ఉండవచ్చును. వీటన్నింటిని దృష్టిలో పెట్టుకొని,

మంత్రిగారు ఎస్టేటు ఎబాలిషన్ యాక్టుకు ఇంకా కొన్ని ఎమెండ్‌మెంట్సు తీసుకురావలసిన అవసరం ఉన్నదని నేను విజ్ఞప్తి చేస్తున్నాను. ఈ చట్టాన్ని తీసుకువచ్చినందుకు మేము మా ఆమోదాన్ని తెలియజేస్తున్నాము.

ఎలమందారెడ్డిగారు ఒక విషయం చెప్పారు. ప్రభుత్వ భూమిని, కమ్యూనల్ లాండ్‌ను జమీందారులు కొంతమంది రైతులకు అమ్మటము, వారు ఆ భూమిని అనుభవించటము జరుగుతున్నది. "ఈ చట్టము pass అయితే మా ఆస్తి పోతుందా?" అని కొంతమంది రైతులు మమ్మల్ని అడిగారు. అందుకు అవకాశం ఈ చట్టంలో ఉన్నదని నేను అనుకోవటం లేదు. ఈ చట్టానికి ఎవరైనా తప్పుగా ఇంటర్‌ప్రిటేషన్ interpretation చేసి, రైతులనుంచి భూమి లాక్కోకుండా చేసేందుకుగాను అవసరమైతే ఒక సవరణ తీసుకురావలసిందిగా కోరుతూ ఇంతటితో నా ఉపన్యాసాన్ని విరమిస్తున్నాను.

శ్రీ యన్. కాశిరెడ్డి (పొదిలి): అధ్యక్షా, జమీందార్లు ప్రజలకు సంబంధించినటువంటి పోరంబోకులు వగైరా భూములను ఏ విధముగ దుర్వినియోగము చేస్తున్నారో గుర్తించి అట్లా చేయకుండ చేయటానికి ప్రభుత్వము కృషిచేస్తున్నది. అది మంచిదేనని అంటున్నాను. ఈ లాంటివి అనేకము గౌ॥ సభ్యులు ఉదాహరణలతో ప్రభుత్వ దృష్టికి తెచ్చారు. కొన్ని ప్రాంతాలలో పలకల గనులు ఉన్నవి. ముఖ్యంగా మా నెల్లూరు జిల్లాలో పొదిలి తాలూకాలో పలకల గనులు అనేక చోట్లలో ఉన్నవి. ఈ ప్రాంతాలను ప్రభుత్వము lease కు ఇస్తున్నది.

శ్రీ కె. వెంకటరావు: ఈ విషయములన్నీ Estates Land Act సందర్భములో వస్తున్నవి. వీటి ప్రసక్తి ప్రస్తుతము ఈ బిల్లులో లేదు. ఇందులో అప్పీల్సును గురించి ప్రభుత్వము అధికారము తీసుకుంటున్నప్పుడు దానికి సంబంధించిన విషయాలు కాకుండ fundamentals of 1948 Act ను గురించి ఈ రోజున చర్చించడము న్యాయమైన విషయముకాదు అని మనవి చేస్తున్నాను.

శ్రీ జి. ఎలమందారెడ్డి: కాశిరెడ్డిగారు Taken Over Estates ను గురించి మాట్లాడుతున్నారు.

శ్రీ కె. వెంకటరావు: Taken Over Estates ను గురించి చెబితే, అందులో గనులు mining licencees ఇవి అన్నీ కూడ ప్రస్తుతము ఈ Amending Bill యొక్క scope లోకి, దీని యొక్క objects and reasons లోకి వస్తాయా? ఈ గనులు వగైరా విషయాలన్నీ ఇప్పుడు ఈ బిల్లు సందర్భములో చెప్పడము చాలా ఆశ్చర్యకరముగా ఉన్నది. ఆ విషయములో సభ్యులకు ఏమైనా కష్టసుఖములు ఉంటే అవి ప్రభుత్వ దృష్టికితెస్తే, అందులో ఏమైనా అన్యాయములు జరుగుతూంటే, అవి అన్నీ ప్రభుత్వము ఆలోచించి అట్లా జరగకుండా తగినచర్య తీసుకుంటుందిగాని ఇప్పుడు ఈ బిల్లు సందర్భములో గనులు, పెద్దలైన వాటికి సంబంధించిన licenses ను గురించి మాట్లాడడము ఏమంత న్యాయమైన విషయము కాదని మనవి చేస్తున్నాను.

శ్రీ యస్. కాశిరెడ్డి: Lleases విషయము నేను చెప్పడము లేదండి. జమీందార్లు ఏమి చేస్తున్నారంటే (Interruption)...............

శ్రీ కె. వెంకటరావు: జమీందార్లు ఏమి చేస్తున్నారో, ఇప్పుడు ఈబిల్లు సందర్భములో ఎందుకు చర్చించడము అని అంటున్నాను.

మిస్టర్ స్పీకర్: ఆ విషయాలన్నీ ఏదో brief గా చెప్పి అంతటితో ఆ subject pass over చేయాలిగాని, ఇప్పుడు ఆ details అన్నీ చెబుతూ పోతూంటే ఇప్పటి కార్యక్రమము జరగదు. ప్రభుత్వము ఇప్పుడు ఈబిల్లు ద్వారా appeal చేయటానికి అధికారము తీసుకోటానికి కోరుతున్నారు. ఏదైనా విషయము ఉంటే, దానిని గురించి general గా చెబుతూ, ఇక్కడ ఇలాంటి అన్యాయాలు జరుగుచున్నవి, అవి సవరించాలని ఏదో brief గా చెప్పాలిగాని, ఇప్పుడు ఆ details లోనికి పోవడము న్యాయముకాదు.

శ్రీ యస్. కాశిరెడ్డి: జమీందార్లు భూములన్నీ తమ చేతులలో పెట్టుకుని ప్రజలకు దక్కనీయకుండ చేస్తున్నారు. ఆ భూములన్నీ వారికేనన్నట్లుగా lease కు విడుస్తున్నారు. ప్రభుత్వము lease కు ఇవ్వడము విషయముకాదు నేను చెప్పేది. జమీందార్లు ఈ విధముగ చేయడములో తమకు ఇష్టము వచ్చినవారికి lease కు ఇస్తున్నారు. అక్కడ ఉన్న కూలీలకు దక్కనియ్యకుండా చేస్తున్నారు. ఎదో కొంతమంది కూలీలను చేర్చి, తావ్వే పలకల కంపెనీలను పెట్టి, ఆరకముగ కూలీలకు సక్రమమైన వేతనాలు ఇవ్వకుండ చేస్తున్నారు. తద్వారా ప్రభుత్వానికి రావలసిన ఆదాయము రాకుండ చేస్తున్నారు. కాబట్టి ఇలాంటివి జరగకుండ ప్రభుత్వము తగినచర్య తీసుకొనవలననే నా ఉద్దేశ్యము.

శ్రీ బి. శంకరయ్య(బుచ్చిరెడ్డి పాలెం—జనరల్): అధ్యక్షా, మన రాష్ట్రములో Estates Abolition Act వచ్చి యిప్పటికి దాదాపు పది సం. లు అయినది. ఇన్ని సం.లు అయిన తరువాత ప్రభుత్వము యీనాటి బిల్లుద్వారా అప్పీలు చేయుటానికి అధికారము కోరుతున్నది. అయితే యీ పది సం. లలో జమీందార్లు ఎన్ని భూములు కాజేశారో లెక్కలులేవు. ముఖ్యంగా మా నెల్లూరు జిల్లాలో సుమారు 750 ఎస్టేటు గ్రామాలు ఉన్నవి. ఇప్పుడు రెవిన్యూ మంత్రిగారైన కళావెంకటరావుగారు అప్పీలు చేయడానికి చదివిన జాబితాలో నెల్లూరు జిల్లావి లేవు. Estates Abolition Act రాకముందు వెంకటగిరిరాజాగారికి ఎంత భూమి ఉన్నదో అది వచ్చిన తరువాత ఎంత భూమి ఉన్నదో లెక్కలుసేకరించి చూస్తే, అంతా బయట పడుతుంది. అప్పగ్రామంలో చేరి దాదాపు రెండు మూడు వేలఎకరాల భూమి పోరంబోకులలో యీ కొమ్మనంత భూమికింద వచ్చేటట్లు పట్టాలు పుచ్చుకొనిఉన్నారు. ఈ Abolition Act వచ్చిన తరువాతనే యీలాంటి అక్రమాలు ఎన్నో జరిగి పోతున్నవి. ఇప్పటికైన ప్రభుత్వము మేల్కొని తగిన శ్రద్ధతీసుకుని అప్పీలు చేయటానికి అధికారము యీనాటి

బిల్లుద్వారా తీసుకుంటున్నందుకు చాలా సంతోషము. కాని యీ అధికారము తీసుకుంటున్నప్పుడు మన ఆంధ్ర ప్రాంతములో ఉన్న పదకొండు జిల్లాలలోను ఎక్కడెక్కడ ఎంతెంతవరకు యిలాంటి అన్యాక్రాంతములు జరిగినవో బాగుగ పరిశీలించి, వాటి అన్నింటికి క్రమమైన లెక్కలు సేకరించి వెంటనే తగు చర్య తీసుకోవడము అవసరమని హెచ్చరిస్తున్నాను. ఇప్పుడు కళా వెంకటరావుగారు చదివిన జాబితాయేకాదు వేలకు వేలు ఎకరాలు జమీందార్లు అక్రమముగ తమ స్వంత భూములుగ పట్టాలు సంపాదించుకొని ఉన్నారు. ఈనాటి బిల్లు ద్వారా ప్రభుత్వము రెండింటి విషయములో అప్పీలు చేయటానికి అధికారము కోరుతున్నది మొదటిది, **communal porambokes,** యితర **Estate lands,** రెండవది ఫలానాది ఎస్టేటు అవునా కాదా అనేది నిజానికి చూస్తే. ఫలానాది ఎస్టేటు అవునా కాదా అనేది నిర్ణయించే సందర్భములో ప్రభుత్వము ఏ విధముగాను జోక్యము కలిగించుకోవడము లేదు. ఫలానాది **under tenure** ఎస్టేటా, లేకపోతే ఇనాం ఎస్టేటా అనేది నిర్ణయించ వలసి వచ్చినప్పుడు ప్రభుత్వము నష్ట పరిహారము యివ్వ వలసి వచ్చిన కేసులలో అది తగ్గటానికి వీలుగా వున్నవాటి విషయములోనే ప్రభుత్వము అప్పీలు చేస్తుందని అంటున్నారు. అలాగైతే అది చాలా అన్యాయమని చెప్పవలసి యున్నది. ఏ గ్రామము విషయములోనైనా **Settlement Officer** లేక ట్రిబ్యునల్, లేక సివిల్ కోర్టులు లేక హైకోర్టు అది ఎస్టేటు కాదు అని తీర్పు ఇస్తే, ప్రభుత్వము దాని విషయములో జోక్యము కలుగ జేసుకోకుండ ఊరకుండడము న్యాయముకాదు. అలాంటి వాటి విషయములో రైతాంగము ఆ భూములు నిలుపు కోటానికి కోర్టుల చుట్టూ తిరుగుతూ వందలు, వేలు రూపాయలు ఖర్చు పెట్టు కుంటున్నారు. ఇలాంటి గ్రామాలు మా నెల్లూరు జిల్లాలో సుమారు 120 గ్రామాలు దాకా **dispute** లో వున్నవి. ఒక సారి ప్రభుత్వము ఫలానా గ్రామము ఎస్టేటు అని నోటిఫై చేసిన తరువాత, అది ఎస్టేటు కాదని తీర్పుయిస్తే ప్రభుత్వము **take up** చేసి అప్పీలు చేయటానికి యీ బిల్లులో అధికారము ప్రభుత్వానికి ఉంటున్నదికాని **objects and Reasons** లో ఎలాగు ఉన్నదంటే ఫలానా గ్రామము **Estate** అవును కాదు అనే దానికి ప్రభుత్వానికి ఏమాత్రము జోక్యము లేదు కానీ, నష్టపరిహారము యివ్వవలసిన చోట్ల, అది తగ్గటానికి మాత్రమే జోక్యము కలుగ జేసుకుంటుందని అంటున్నారు. అలాగైతే, అది సరైన విధానము కాదు. రైతులు తమ భూములు నిలబెట్టుకోటానికి కోర్టుల చుట్టూ తిరుగుతూ ఎంతో శ్రమపడుతున్నారు. ఇది చాలా ముఖ్యమైన సమస్య. ఈ భూములు నిలుస్తాయో, లేదో అని వీటిని నిలబెట్టు కోటానికి రైతాంగము చాలా తాపత్రయ పడుతున్నారు. ఇంతవరకు కూడా ప్రభుత్వము రైతాంగానికి సహాయము చేస్తుందని ఆశించి యున్నారు. పది సంవత్సరములుగా యీ ప్రభుత్వం ఏమీ చేయలేదు. 1956 ఈనాం భూముల రద్దు చట్టము ద్వారా రైతాంగానికి యీ ఇనాం భూములమీద వున్నటువంటి హక్కులు అన్నీ పోయి భూములు పోగొట్టు కునే పరిస్థితి ఏర్పడినది. ఇనాందార్లు ఆ భూములు అన్ని రైతాంగము నుంచి లాగుకునేందుకు ప్రయత్నిస్తున్నారు. ప్రభుత్వము రైతాంగానికి సహాయము చేస్తుందా? లేదా లేక పోతే ఏమి చేయాలి, అని ఆందోళనలో ఉన్నారు. ఇలాంటి వాళ్ళు దాదాపు నాలుగు అయిదు వేల గ్రామాలలో ఉన్నారు. ప్రభుత్వము వద్దకు రాయభారము రావలెనని గూడ ఆలోచిస్తున్నారు. ఇప్పుడు ఈ బిల్లు లోని **Objects and Reasons** లో చెప్పిన ప్రకారము చూస్తే, ఫలానా గ్రామము ఎస్టేటు అవునా? కాదా? అనే విషయము మాక

కాజట్టదు అని ప్రభుత్వము మౌనందాల్చి కూర్చునేటట్లయితే అది న్యాయము గాదు. ఈ నాలుగు అయిదు వేల గ్రామములలో ఉన్న రైతాంగమునకు భూములు నిలబెట్టే ఆలోచన ప్రభుత్వము చేయవలసి యున్నది. అలాంటి సహాయము ప్రభుత్వం చేయడము అవసరము. ఇదిగాక యింకను రెండు బిల్లులు తెస్తున్నానని కళా వెంకటరావుగారు చెబుతున్నారు. రైతాంగానికి భూములు నిలబెట్టే ఆలోచన చేయమని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ఒక్క పోరంబోకు భూముల విషయమే కాదు ఎన్నో సంవత్సరములుగా సాగుచేసుకునే భూముల విషయము కూడ ఆలోచించమంటున్నాను. ఎస్టేటు కాదు అని చెప్పినందువల్ల, ఆ రైతులు వేలు, లక్షలు ఎకరాలు కోల్పోయే ప్రమాదం ఏర్పడినది. సదరు భూములు నిలబెట్టేటట్లు అధికారము యీ బిల్లు ద్వారా పొందినారు కనుక వాటిని నిలబెట్టినప్పుడే, రైతాంగము సంతోషించ గలుగు తుంది. అంతే కాని ఫలానా గ్రామము ఎస్టేటు అవునా? కాదా? అనే ప్రసక్తి ప్రభుత్వానికి లేదు అని చెప్పడం సరికాదు. ఏమైనప్పటికినీ, యీ బిల్లు ఏదో విధముగ కొద్దో గొప్పో రైతులకు ఉపయోగపడేది కనుక దీనిని అందరు బలపరుస్తున్నారు ఇది రైతులకు పూర్తిగ ఉపయోగ పడేటట్లు ఎటువంటి చర్యలు తీసుకొంటారో సమాధానము చెప్పవలెనని మంత్రిగారిని కోరుతూ విరమిస్తున్నాను.

శ్రీ యన్. వెంకయ్య (అద్దంకి): అధ్యక్షా, 1936వ సం॥ నుంచే కాకుండ, అంతకు ముందే ఈగ్రామము ఇనాము ఎస్టేటు అవునా కాదా అనే వివాదము వస్తూనే ఉన్నది. అప్పటి నుంచి ఇప్పటిదాకా ఎన్నో సవరణ బిల్లులు వచ్చినవి; చట్టములు అయినవి. కానిచాలా గ్రామాలు కోర్టులలోనే appeals లో ఇంతవరకు గూడ ఉంటునే ఉన్నవి. ఈ సమస్య ఎన్నో విధములుగ తగాదాలతో అందరినీ కలవర పెడుతూనే ఉన్నది. ఏమైనప్పటికిని యింతవరకు దీనికి ఏ విధముగనైనను తుది స్వరూపమురాలేదు. అందులో ముఖ్యంగా కొన్నికొన్ని గ్రామాల విషయములో కేవలము సాంకేతిక కారణములవల్ల, తగుశ్రద్ధ తీసుకుని సకాలములో అప్పీలు చేయకనో మరేయితర కారణముల చేతనో చిట్టచివరకు రైతులకు భూముల మీద హక్కు లేకుండ పోవడము జరిగింది. అందువల్ల ప్రభుత్వము ఈ రోజున తగుశ్రద్ధ తీసుకుని, అప్పీలు చేయటానికి అధికారము ఈ బిల్లు ద్వారా కోరడము చాలా సంతోషముగ నున్నది. ఈ విషయములో కళా వెంకటరావుగారు చదివిన జాబితా మాత్రము మరల పరిశీలించి సమగ్రమైన జాబితాను తయారు చేయించి త్వరలోనే అప్పీలు చేయుడము ప్రారంభించి, రైతాంగానికి తగు రక్షణ కలుగజేస్తారని ఆశిస్తున్నాను.

అదేవిధముగ చిన్న సాంకేతిక కారణములవల్ల అప్పీలుకు పోయినప్పటికిని, రైతాంగానికి కూడ ప్రభుత్వము తగు సహాయము చేయటానికి, ఇదివరకు ప్రభుత్వ దృష్టిలోనికి రానటువంటి కేసుల విషయములో కూడ appeal చేయటానికి, తద్వారా రైతులకు హక్కు కలుగజేయుటానికి ప్రభుత్వము కృషిచేస్తే రైతాంగము సంతోషిస్తుంది. ఈ బిల్లు ద్వారా ఎక్కువ మందికి ఉపయోగించటానికి అవకాశము కలుగజేస్తే, ఈ సమస్య ఎక్కువ సంతృప్తికరముగ పరిష్కారము అవుతుందని ఆశిస్తున్నాను. ప్రభుత్వంవారి తరఫున శ్రీ మంత్రిగారు ఈ రోజున ఒక జాబితా చదివారు. అది ఇంకా సమగ్రం చేయబడుతుందని ఆశిస్తున్నాము. చాలా త్వరగా ఈ వివరాలు సేకరించడం అవసరం. రైతులకు కూడా అప్పీలు హక్కు కలిగించడం ఎంత అవసరమో సూచించి

ఉన్నాము. ప్రభుత్వంవారు త్వరగా ఈ కార్యక్రమానికి పూనుకున్నప్పుడు ఈ పింతా చట్టాల యొక్క లాభంకాని—శ్రీ మంత్రిగారు ప్రవేశ పెట్టబోతున్న రద్దుచట్టంగాని మిగతా ఇతర చట్టాల ఉపయోగంకాని – రైతులు పొందడానికి అవకాశం కలుగుతుంది. అందువల్ల వెంటనే తగిన అవకాశాలు రైతులకు కూడా కల్పిస్తారనీ, ఈ సమస్య విషమతరము కాకుండా ఇంతటితో నైనా శ్రద్ధ తీసుకోవలసినదిగా కోరుతున్నాను. అలాగే జమీందారీ గ్రామాలలో రైతులకు ప్రతికూలమైన సమస్యలు ఎన్నెన్నో ఏర్పడి, ఎన్నో విధాలవారు అవస్థలు అనుభవిస్తున్నారు అవన్నీ ఈ బిల్లుద్వారానే పరిష్కార మవుతాయని నేను ఆశించడంలేదు. కాని వాటిని దృష్టిలో నుంచుకుని జమీందారీ రద్దు చట్టానికి సమగ్రమైన సవరణలు ముందుముందు తీసుకువస్తారని ఈ సందర్భంలో ఆశిస్తున్నాను. ఈ బిల్లును ఇప్పుడు తీసుకువచ్చినందుకు మంత్రిగారిని అభినందిస్తూ ఈ బిల్లు తగినవిధంగా కార్యరూపంగా అమలో పెట్టేలాగు తగినశ్రద్ధ తీసుకోవలసినదిగా వారిని కోరుతూ విరమిస్తున్నాను.

* శ్రీ ఇ. అయ్యపురెడ్డి (నందికొట్కూరు—జనరల్): అధ్యక్షా, ప్రతిపక్షం వారితో సహా ఈ బిల్లును ఏకగ్రీవంగా ఆమోదించడం, బలపరచడం, సంతోషకరమైన విషయం. ప్రభుత్వానికి అప్పీలు చేసుకునే హక్కు 1948 యాక్టు క్రింద ఉండాలనే విషయం వివాదాతీతమైనది. అందరూ ఒప్పుకుంటూ ఉండేదే, కాని 1948 వ సంవత్సరంలో ప్యాసయినటువంటి ఈ చట్టంలో ఉన్నటువంటిలోటు ఇంతకాలంవరకూ ప్రభుత్వంవారు గుర్తించకుండా పోవడం ఇంచుమించు ఒక దశాబ్దం అయిన పిమ్మట ఈ లోటును పూరించడానికి ప్రయత్నం చేయడం అనేది కొంత ఆశ్చర్యకరమైన విషయం. ఇప్పుడు 10 సంవత్సరాల తదనంతరము కొత్తగా limitation కావాలని, ఈ బిల్లు ద్వారా ప్రభుత్వం limitation తీసుకుంటుంది. ఇది legal history లో చాలా కొత్తది. ఈ విధంగా జరిగినటువంటి యాక్టులు చాలాలేవు. పోనీ ఈ విధమైన అధికారాన్ని ప్రభుత్వం తీసుకున్నప్పటికీ తాను ఏ ఆశయాన్ని సాధించాలను కొన్నదో ఆ ఆశయాన్ని త్వరగా సాధించడానికి వీలుండదేమో అనుకుంటాను. ఈ బిల్లును ఒక ఆశయముతో తీసుకు వస్తున్నానని మంత్రిగారు వివరాలలో వివరించారు. ఆ వివరాలను ఇంకా విస్తృతం చేయాలని ప్రతిపక్షంవారు కోరారు. వారుకొన్ని ఉదాహరణలుచెప్పారు. ఆ ఉదాహరణల జాబితాలో ఇంకా కొన్ని చేర్చాలని ప్రతిపక్షంవారు కోరుతున్నారు. ఈ ఉదాహరణల జాబితాలో ఇంకా కొన్ని చేర్చవలసినదని ప్రతిపక్షసభ్యుడూ, లేకపోతే ఇనాందారో, రైతో ఈబిల్లు అమలులోనికి వచ్చినప్పటినుంచి కూడాప్రభుత్వానికి విజ్ఞాపనలు ప్రారంభంచేస్తారు. మంత్రిగారి పైనగాని, ప్రభుత్వంపైనగాని ఒత్తిడి కూడా రావచ్చును. ఉదాహరణకు చెప్పాలంటే "మా కరిపెన గ్రామం విషయంతో పొరపాటు జరిగింది. మళ్ళీ అప్పీలు చేయడానికి ప్రభుత్వానికి అధికారంవుంది కనుక appeal చేయవలసినందిగా" నేను దరఖాస్తు పెట్టవచ్చును. ఈ విధమైన బాధలు ఈ బిల్లుద్వారా ప్రభుత్వానికికలుగడానికి అవకాశం ఉందని నేను చెప్పకతప్పదు. ఏ ఆశయాన్నయితే సాధించాలని అనుకున్నామో ఆ ఆశయాన్ని సాధించడానికి ప్రత్యక్షంగా ఒక బిల్లును తీసుకురావడానికి ఎలాంటి ఆటంకమూ ఉండకుండా ఉండేది. ఉదాహరణకు కర్నూలు జిల్లాలో మంచాల అనేది ఎస్టేటుకాదని తీర్మానం చేసినట్లు దానిపైన ఎలాంటి అప్పీలు లేనందువల్ల కొన్ని కష్టాలు కలిగినట్లు మంత్రిగారు,

సెలవిచ్చారు. ఎస్టేట్లు కాని వాటిని ఎస్టేట్లని declare చేసినవి ఏవయితే ప్రభుత్వం దృష్టిలో ఉన్నవో వాటినన్నిటినీ జాబితాలో చేర్చి, 'ఇవిగో ఇవి estates, ఇవి communal lands' అని ఒక చిన్న బిల్లును తీసుకొని వచ్చినట్లయితే మీరు కోర్టులకుపోయి కోర్టులో వివాదంజరిగి కోర్టు యొక్క తీర్మానంపైన ఆధారపడవలసిన అగత్యం లేకుండా చేయడానికి వీలుండేది. ఉదాహరణకు చెప్పాలంటే 1952వ సంవత్సరంలో ఒక Act ప్యాసు చేశాను. దానిక్రింద తూర్పు గోదావరి జిల్లాలో రంపచోడవరం The Madras Scheduled Areas Estates (Abolition and Conversion into Ryotwari) Regulation of 1951 తాలూకాలో, యల్లవరం తాలూకాలో ఉన్నటువంటి ఇంచుమించు 70, 80 ఇనాం గ్రామాలనుండీ లేక ముఠా గ్రామాలనుండీ, వాటన్నిటికీ ఈ Estates అనువర్తించేటటుల చేశాము. ఆ విధంగానే మంత్రిగారు ఏ ఏ గ్రామాలలోగాని, ఏ ఏ ఇనాం గ్రామాలలోగాని ఏఏ విషయాలలోగాని అన్యాయం జరిగిందని Estates Abolition Act సరిగాఅనువర్తించలేదని అనుకుంటున్నారో వాటిని ఒక షెడ్యూలు క్రింద తయారుచేసి ఆ షెడ్యూలులో సూచించినటువంటి వన్నీకూడా ఎస్టేట్లే. ఇంతకుముందు కోర్టు తీర్మానం చేసినప్పటికి కూడాఇవి ఎస్టేట్లే అని ఒక చిన్న బిల్లును ప్రతిపాదించినట్లయితేప్రభుత్వం ఏ ఆశయంతో ఈ అధికారాన్ని పుచ్చుకుంటున్నదో ఆ ఆశయము సులభంగా నెరవేరేదని నేను భావిస్తున్నాను. ఇప్పుడు అధికారం తీసుకుంటున్నారు. కోర్టులకు వెళ్లితే ఈ సంవత్సరంలోగా దావావేసి ఇంతకు ముందు గెలిచి అధికారాన్ని సంపాదించి ఒక హక్కును సంపాదించిన పార్టీపైన, ఆపార్టీ ఇతరులకు అన్యాక్రాంతంచేస్తే అటువంటి వారందరిపైన ఇప్పుడు దావాచేసి ఆ దావాలో ప్రభుత్వం గెలుపొందితేగాని ఈ బిల్లు యొక్క ఆశయం నెరవేరదు. ఏకారణం చేతనయినా కోర్టులలోగాని, ట్రిబ్యునలులోగాని writ దాఖలు చేసిన హైకోర్టులోగాని ప్రభుత్వం గెలువలేని పక్షంలో ఏ ఆశయంతో ఈ బిల్లును మనం తీసుకుని వచ్చామో ఆ ఆశయము నెరవేరదు. ఆ ఆశయం నెరవేర్చడానికి ఇంకో బిల్లును కూడా తీసుకురావలసిన అగత్యం ఉంటుంది. కాని ఈ అధికారం ఈ Act క్రింద ప్రభుత్వానికి ఎప్పటికయినా ఉండితీరవలసినదే, అందువల్ల ఈ బిల్లును నేను సర్వసంపూర్ణంగా ఆమోదిస్తున్నాను.

శ్రీ టి. వి. రాఘవులు : (కొవ్వూరు—రిజర్వుడు) : అధ్యక్షా, ప్రభుత్వం తెచ్చినటువంటి సవరణ బిల్లును నేను బలపరుస్తున్నాను. అయితే గ్రామాలలో సాముదాయక ప్రయోజనాల కొరకు ఉద్దేశించబడిన ఆస్తులను జమీందారులు ధన లోభం చేత అన్యాక్రాంతాలు చేయడం వారి ఆస్తులుగా సెటిల్మెంటు ఆఫీసర్లు దగ్గర వాదన చేసి గెలవడం, మనకుఅప్పీలు చేసుకునే హక్కు లేకపోవడం చేతనే మనం యింతవరకు బాధపడడం అనేది మనం చూసినటువంటి విషయం. అయితే యిప్పుడు యీబిల్లు ద్వారా అటువంటి అప్పీలు హక్కును కలిగించడం అనేదిప్రభుత్వంవారి ఉద్దేశ్యం. అది వాంఛనీయమే. మంచిదే. కాని ఒక విషయం మాత్రం అందులోగమనించాలి. ఈ హక్కు యీ బిల్లు శాసనం అయినదిమొదలు కొని అటువంటి అప్పీలు హక్కును యిస్తున్నదంటే ఎవరికీ ఎటువంటి అందోళనా ఉండనక్కర లేదు. ఇదిఅందరూ ఆమోదించవలసిన విషయం. కాని యింతవరకు, జరిగిపోయినటువంటి విషయాన్ని, గతాన్నికూడాతిరుగ తోడ్డానికి యిప్పుడు మళ్లీ హక్కు సంక్రమింప చేయాలని retrospective effect తో law చేసేటప్పుడు ఒక విషయం మాత్రం గమనించాలి. జమీందారులు వారికుండే పలుకుబడి చేత చేసినటు

వంటి transactions ఆస్తి binami transactions అనుకోడానికి విలులేదు. అమాయకులైన రైతుల దగ్గర డబ్బు గుంజుకుని ప్రతిఫలం తీసుకుని అన్యాక్రాంతాలు చేసి ఉండవచ్చు అటువంటి వారికి యిప్పుడు మనం చేయ బోయేటటువంటి retrospective effect తో appeal హక్కు కలిగించినట్లయితే అమాయకులైనటువంటి వారు యిబ్బంది పడవలసిన పరిస్థితులుంటాయేమో అనేది ప్రభుత్వంవారు చూడాలి. సామ్యదాయక ప్రయోజనాలకు ఉద్దేశించినటువంటి యీ బిల్లును కేవలం కొంతమంది అమాయక రైతులకు బాధ కలిగించేదిగా ఉండడం అనేది, retrospective effect యివ్వడం ఎంతవరకు అవసరం; ఇంతవరకు ప్రజాస్వామికంగా ప్రభుత్వం నడుస్తూవుండి యిప్పుడు వెనుకకు నెట్టడం అనేది ఎంతవరకు సమర్థనీయంగా వుంటుందో, వాంఛనీయముగా వుంటుందో, ఒకసారి ప్రభుత్వంవారు పునరాలోచన చేయవలసినదనీ, కేవలం యిటువంటి retrospective effect యివ్వకపోతే యీ శాసనంవల్ల ప్రయోజనం ఉండదూ అంటే తప్ప retrospective effect తో law ప్యాసు చేయడం అనేది principle రీత్యా మంచిదికాదని మనవి చేస్తూ నేను యింతటితో విరమిస్తున్నాను.

**Sri V. K. Naik (Sultan Bazar): Mr. Speaker*, Sir, I have nothing to add further to what has been just now said by my hon. friend from Kovvur. I fully agree with him that Government is taking some powers,—some rights,—not only for limitation they have brought this Bill,—but they are having some inherent right, and they should get it ; but while getting that right, would it be in equity and would it be right or just to say that that right would be exercised with retrospective effect of one year as they have been claiming in this Bill. I know, so far as I understand, this was also contemplated by the erstwhile Andhra Government at Kurnool, when they were discussing this question.

Sri K. Venkata Rao: For the information of the hon. Member and to cut short the discussion, I would like to submit to the hon. Member that the whole series of legislation relating to estates or inams...

Mr. Speaker : Through me.

Sri K. Venkata Rao : Through whom else can I appeal to him, Sir ?

The point is that the whole legislation about zamindary estates, inams, etc., is a legislation with retrospective effect. It cannot be stopped only for one amendment. The whole legislation is itself a retrospective legislation : in 1947 for all the three Acts, it was given retrospective operation ; again

even the Advisors who amended the Inams Act in 1945 gave it a ten-years' retrospective effect. Therefore, at this last stage, there is no point in discussing about the retrospective effect, after having achieved everything, at the last moment.

Sri V. K. Naik: Still. sticking to my own observations, I feel that though it was given ten years' retrospective effect previously under the whole legislation, on the Estate lands Act or Land Revenue Act, it would not be in equity hereafter to bring in any such Bill by which the Government would be able to modify any transactions or decisions of the Tribunal. I feel that such matters should not be with retrospective effect or as has been said just now the people whose lands must have passed through so many hands should not, for any reason or for no fault of theirs, be punished. They would be put to loss. Therefore, my appeal to the Government is to concede, if they feel that they could do it, because there would not be so much of advantage to the Government, as I understand, because, from the lists that have been read out, there has not been such a heavy loss to the Government, if it is only put...

Sri K. Venkata Rao: Only one man has taken 3,300 acres on patta. I have read the names of villages.....

Sri V. K. Naik: My own opinion is that this Bill should not be applied with one year's retrospective effect as has been stated in the Bill and as reported by the Select Committee.

*శ్రీ కె. వెంకటరావు:— అధ్యక్షా, ఇప్పుడు చాలా మంది స్నేహితులు మాట్లాడారు. ఈ బిల్లుయొక్క అవసరాన్ని గురించిన్నీ ఈ బిల్లులోని న్యాయాన్ని గురించిన్నీ ఈ బిల్లులోని అందరు ఏకగ్రీవమైన అభిప్రాయాన్ని ప్రకటించినందుకు నాకు చాలా సంతోషం. ఈ బిల్లులో చెప్పబడ్డ లోపాలు కాక ఇంకా లోపాలున్నాయి అని ఒక విషయం చెప్పబడ్డది. అధికారాన్ని తీసుకునే విషయం లోనూ మంత్రిగారు చదివిన లిస్టు సరిపోదని, ఇంకా ఇతర విషయాలున్నాయని ఇంకొక విషయం ముఖ్యంగా ప్రతి పక్ష సభ్యులు చెప్పారు. ఎస్టేటు లాండు ఆక్టు అమలు చేయడంతో మిగిలిన సెక్షన్ల క్రింద ఏరకంగా చర్య తీసుకోవాలో—ఏమైనా అవసరం ఉన్నదని ప్రభుత్వం భావిస్తే—వివరణలు తీసుకు రావడానికి ఏ విధమైన అభ్యంతరం వుండదు. నేను చదివిన లిస్టు exhaustive అని నేను చెప్పలేదు. ఇప్పటికి ప్రభుత్వం దృష్టిలో వున్నవి ఇవి అని మాత్రమే చెప్పాను. పన్నెండు కేసులు అని అన్నాను. ఒక చోట 22 కేసులు అని అన్నాను. కమ్యూనల్ పోరంబోకు భూమి అనుకొనేది 3250 ఎకరాలు ఒకే వ్యక్తి క్రిందకు సెటిల్మెంటు ఆఫీసరు తెచ్చినప్పుడు అటువంటి దాని

విషయమై అప్పీలు పెట్టక పోతే బిల్లు ఎందుకు పెట్టాలో నాకు అర్థం కావడం లేదు ఈ బిల్లు పెట్టడానికి ఆలస్యం ఎందుకు అయినది అని అడుగు తున్నారు. కోర్టు జడ్జిమెంటు చెప్పాలి కదా! ముందు సెటిల్మెంటు ఆఫీసరు సెటిలు చేసాడు దాని మీద అప్పీలు వెళ్ళినది. గవర్నమెంటు కూడా అప్పీలు ఫైలు చేసారు. కాని అప్పీలు డిస్మిస్ చేయబడింది ఎందుచేత డిస్మిస్ చేయబడింది? Merits వల్ల ఆ భూమి పోరంబోకు కాక, కాదు; ఈ భూమి ఉదయానకు వెళ్ళవలసినదే అంటే మనం మాట్లాడే వాళ్ళం కాదు. అట్లా అయితే ఇంక ఏమి గొడవ లేదు అప్పీలు చేసే అధికారం లేదు అన్నారు 'A person can appeal against any person' అని ఉన్నది; General Clauses Act ప్రకారం person does not include Government కాబట్టి గవర్నమెంటుకు అప్పీలు చేసే అధికారం లేదని కోర్టువారు జడ్జిమెంటు యిచ్చారు. నా దగ్గర జడ్జిమెంటు కాపీ కూడా ఉన్నది. అందువల్ల ఈ బిల్లు అవసరం ఏర్పడి ఈ రకంగా తీసుకు రావడం జరిగింది. కొంతమంది మిత్రులు కొన్ని పేర్లు కూడా చెప్పారు. వాటిని కూడా చేర్చ వలసిందని. నేను అనుకున్న పరిస్థితులు ఆ గ్రామాలకు కూడా ఉన్నట్లయితే తప్పకుండా చేస్తారు; ప్రభుత్వానికి ఏ విధమైన అభ్యంతరం లేదు. అయ్యపరెడ్డిగారు ఒక క్రొత్త పాయింటును raise చేసారు. క్రొత్త గ్రామాలను చేర్చాలని ప్రభుత్వం మీద వత్తిడి తీసుకు వస్తారేమో అని అన్నారు. Pressure కు లొంగే వారెవరూ ఇక్కడ లేరు; నాకు లొంగే అలవాటు లేదని సంగతి వారికి తెలుసును. కాని న్యాయమైన విషయాలు, నేను చెప్పిన సిద్ధాంతాలకు లోబడి ప్రభుత్వ దృష్టిలో లేని ఏ విషయాన్ని అయినా ప్రభుత్వ దృష్టిలోనికి తెస్తే తప్పకుండా ఆ విషయమై పని చేయడానికి అభ్యంతరం వుండదని నేను మనవి చేస్తున్నాను. ఆలస్యానికి కారణం కూడా మనవి చేసినాను. ఆఖరున మాట్లాడిన ఇద్దరు, రాఘవులుగారు, వాసుదేవ్ నాయక్ గారు, retrospective effect గురించి చెప్పారు. Retrospective effect లేక పోతే వ్యవహారమే లేదు. 1802 వ సంవత్సరంలో వంశపారంపర్య సూర్య చంద్రాదులున్నంత కాలమూ నీవు ఈ జమీందారీ అనుభవించ వలసిందని పెర్మనెంటు సెటిల్మెంటు వ్రాసారు.

సూర్యుడు, చంద్రుడు ఉన్నా జమీందారీలు, ఎస్టేటులు వెళ్ళిపోయాయి. కాలం మార్పును అనుసరించి సాంఘిక వ్యవహారాలలోను దేశ పురోభివృద్ధికి జరిగే విషయాలలోను కొంతమందికి నష్టం వస్తుంది; కొంతమందికి లాభం వస్తుంది. కాని దేశాభ్యుదయానికి సంకల్పించిన ఇటువంటి చట్టాలను ఎక్కువగా తోడ్పడి అమలులోనికి తీసుకు రావలసిన అవసరం ఉన్నది. సభ్యులు యింత సదభిప్రాయాన్ని చూపిన బిల్లును తమరందరు ఏకగ్రీవంగా అమల్లోనికి తీసుకురావాలని మనవి చేస్తున్నాను.

Mr. Speaker: The Question is:

"That the Madras Estates (Abolition and Conversion into Ryotwari) (Andhra Pradesh Second Amendment) Bill. 1957, as reported by the Select Committee be taken into consideration at once."

The motion was adopted.

Mr. Speaker: There are no amendments to any of the clauses of the Bill. Now I put them to vote.

CLAUSES 2 TO 4

Mr. Speaker: The question is:

"That Clauses 2, 3 and 4 stand part of the Bill."

The motion was adopted.

Clauses 2, 3 and 4 were added to the Bill.

SHORT TITLE AND PREAMBLE

Mr. Speaker: The question is:

"That Short Title and Preamble stand part of the Bill."

The motion was adopted.

Short Title and Preamble were added to the Bill.

Sri K. Venkata Rao: Sir, I beg to move:

"That the Madras Estates (Abolition and Conversion into Ryotwari) (Andhra Pradesh Second Amendment) Bill, 1957, as reported by the Select Committee, be passed into law."

Mr. Speaker: Motion moved.

*శ్రీ పి. సుందరయ్య: అధ్యక్షా, మంత్రిగారి సమాధానంలో శాసన సభ్యులు raise చేసిన ఒక విషయానికి మాత్రం సమాధానం రాలేదు. అందుచేతనే ఈ బిల్లును మూడవ పర్యాయం చదువుతున్నప్పుడు మరొక పర్యాయం మంత్రిగారి దృష్టికి తెచ్చి వారేమి ఆలోచిస్తున్నారో తెలుసుకోవాలని లేచాను. జమీందారులు, ఈనాందారులు తమకు లేని హక్కును సెటిల్మెంటు ఆఫీసరును కూడకట్టుకొనియో, మరొక రీతిగానో ఎస్టేట్లు కావని, స్వాధీనం చేసుకున్నారు. 3200 ఎకరాలు పైగా స్వాధీనం చేసుకున్న ఉదాహరణలు కూడా చెప్పారు. ఈ రోజున ఆ భూములు జమీందారుల క్రింద లేక వారి బంధువుల క్రింద ఉన్నట్లయితే, అవన్నీ బినామీగా చూపించి భూమిని తిరిగి అక్రమించుకొనడమున్నట్లయితే సరిగానే ఉంటుంది. దానికి సంబంధించినంతవరకు ఈ బిల్లును బలపరుస్తాము. కొన్ని సందర్భాలలో లేని హక్కులున్నవని చెప్పి పేదరైతాంగానికి అమ్మివేసారు. ధనిక రైతులు కొనుక్కున్న భూములను లాక్కోవడానికి వారికి ఏటువంటి అభ్యంతరమూ లేదు. జమీందారులకు లేని హక్కు ఉన్నది అని చెప్పగా పేదరైతులు ఆ మాటలను నమ్మి కొనుక్కున్నప్పుడు, సెటిల్మెంటు ఆఫీసరు అటువంటి హక్కు జమీందారుకు ఉన్నదని నిర్ణయించినప్పుడు, దానిపై ప్రభుత్వం అప్పీలు తీసుకు వెళ్లి జమీందార్లు

అటువంటి హక్కు లేదు అని రుజువు చేస్తే, ఇదివరకు జమీందారులకు డబ్బు ఇచ్చి కొనుక్కున్న పేదరైతులను భూములనుండి తొలగించకుండా, జమీందారులనుండే నష్టపరిహారాన్ని రాబట్టవలసి ఉంటుంది. బిల్లులో అటువంటి హామీ ఏమీ లేదనుకోండి. అయినా ఈ సవరణ చట్టంక్రింద ప్రభుత్వం చర్య తీసుకునేటపుడు, న్యాయరీత్యా హక్కు ఉన్నదనే అభిప్రాయంతో కాక, పేద ప్రజలకు వారు డబ్బు ఇచ్చి కొనుక్కున్న భూమి వారికే ఉండేటట్లు జమీందారుల నుంచి నష్టం రాబట్టుకునేటట్లు చర్య తీసుకోవాలి.

అందుచేత ప్రభుత్వం దీన్నిగురించి ఎటువంటి చర్య తీసుకోదలచుకొన్నదీ తెలియచేస్తే ఈ బిల్లును మేము హృదయపూర్వకంగా బలపరుస్తాము. మేమే కాకుండా, పేద ప్రజలందరు కూడా ఈ బిల్లును బలపరుస్తారు. రిట్రాస్పెక్టివ్ ఎఫెక్ట్ క్రిందకు వచ్చినప్పుడు జమీందార్లకు నష్టంరాకుండా, తాము కొనుక్కొన్న భూమివల్ల తమకే నష్టంవస్తుందనే భయము, అపోహ ప్రజలకు లేకుండా పోతుంది. ప్రజలలోవున్న అపోహను పోగొట్టి ప్రభుత్వం మంచి పనులు చేయాలి. ప్రజలలో ఆ అపోహ, భయము పోయినప్పుడే వారు ఈ బిల్లును బలపర్చగలరు. అందువల్ల ప్రభుత్వ అభిప్రాయము ఏమిటో స్పష్టముగా వివరించమని కోరుతున్నాను.

* శ్రీ కె. వెంకటరావు : శ్రీ సుందరయ్యగారు చెప్పిన విషయానికి అంత త్వరగా సమాధానం చెప్పటానికి వీలులేదు. ఈ భూములన్నీ పోరంబోకు భూములే. అందరకూ సంబంధించినవే. తనకు శక్తి లేక జమీందారు అమ్మినవి అవి. ఆ భూమి గ్రామానికి సాముదాయకంగా కావాలా అక్కరలేదా అనే విషయం తేలకుండానే ఎవరో కొనుక్కొన్నారని పూర్వోత్తరం వున్న భూములన్నీ ఎవరికో అప్పగించినట్లయితే, అది న్యాయంగా వుండదు. అంతవరకే నేను చెప్పగలను. ముందు మేము అప్పీలు చేయాలి. "ఇచ్చిందీ తప్పు, ఇదీ గవర్నమెంటుది" అనే నిర్ణయం మాకు రావాలి. ఆ నిర్ణయము వచ్చిన తరువాత ఆ భూమి ఎవరి ఆధీనంలో వుందనే విషయం ఆలోచించాలి. ప్రభుత్వం ఆ పోరంబోకు భూములను, బంజర్లను బీద ప్రజలకు పూరకనే ఇస్తున్నది. ఆ భూమి ఇదివరకు కొనుక్కొన్నవారు బీదవారైతే ఆ భూమి వారికే ఇవ్వటానికి వీలు అయితే ఆ విషయం ప్రభుత్వం ఆలోచిస్తుందని నేను చెబుతున్నాను. పూర్వోత్తరంవున్న పోరంబోకు భూమి తనదని జమీందారు అమ్మివేస్తే, ఆ భూమిని కొనుక్కొన్నవారి పై దావా వేయటం ఎందుకు? అది వారి క్రింద వదిలి పెడితే బాగుంటుంది అంటారు. భూమిని సాముదాయకంగా వినియోగించుకొంటూ, మిగిలిన భూమి ఏదైనావుంటే, దానిని బీద ప్రజలకు ఇవ్వటానికి ఏమీ అభ్యంతరం లేదు. బీద ప్రజలంటే ఎవరో అందరికీ తెలుసు. 'భూమి లేనివారు' అని అర్థం. ఆ విషయాన్ని విచారించి, ప్రభుత్వం చర్య తీసుకొంటుందని నేను మాట ఇస్తున్నాను. కనుక ఈ బిల్లును శాసనం చేయవలసినదని కోరుతున్నాను.

I beg to move :

"That for the words 'Second Amendment Bill', wherever occurring in the Bill, the following words be substituted, namely, 'First Amendment Bill'.

Mr. Speaker : Amendment moved.

(PAUSE)

Mr. Speaker: The question is:

"That for the words 'Second Amendment Bill,' wherever occurring in the Bill, the following words be substituted, namely, 'First Amendment Bill'."

The motion was adopted.

Mr. Speaker: The question is:

"That the Madras Estates (Abolition and Conversion into Ryotwari) (Andhra Pradesh First Amendment) Bill, 1957, be passed into law."

The motion was adopted.

6-15 P.M. *The House then adjourned till Half Past Eight of the Clock on Monday, the 28th October, 1957.*